7. నీటి అందాలు

Name - Class - III Subject:- Telugu

**I. కింది పేరాని చదవండి.**

## నాగార్జున సాగర్

తెలంగాణలో ప్రతి ఒక్కరు చూడదగిన ప్రాజెక్టు నాగార్జున సాగర్ ప్రాజెక్టు. ప్రపంచంలోనే అతి ఎత్తయిన రాతి కట్టడం. నల్లగొండ జిల్లాలో కృష్ణానది మీద దీన్ని నిర్మించారు. 1955లో భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశాడు. ఇక్కడి నుండి14 కి.మీ. లాంచిలో ప్రయాణం చేస్తే నాగార్జున కొండ వస్తుంది. ఇక్కడ పురావస్తు శాఖ వాళ్ళు జరిపిన తవ్వకాలలో అనేక బౌద్ధ శిల్పాలు దొరికినవి. అవి క్రీ.శ. 1-3 శతాబ్దం కాలం నాటివి. వీటికి ఒక మ్యూజియం ఏర్పాటు చేసి సందర్శకుల కోసం అందుబాటులో ఉంచారు. ఇక్ష్వాక రాజులు ఈ ప్రాంతాన్ని విజయపురి పేరుతో పరిపాలించారు. నాగార్జునసాగర్ నుండి 10 కి.మీ ప్రయాణం చేస్తే అనుపు అనే ప్రదేశం వస్తుంది. ఇక్కడ బౌద్ధ మతానికి చెందిన నాగార్జునుడు విశ్వవిద్యాలయాన్ని నిర్మించాడు.

**సరియైన సమాధానంను క్లిక్ చేయండి.**

1. పై పేరాలో దేని విశిష్టతను గురించి తెలుస్తుంది.

   నాగార్జున అభయారణ్యం　　నాగార్జున సాగర్　　నాగార్జున కాలువ

2. నాగార్జున సాగర్ ఏ జిల్లాలో ఉన్నది ?

   కృష్ణా　　నిజామాబాద్　　నల్లగొండ

3. నాగార్జున సాగర్ ఏ నది పై ఉన్నది ?

   కృష్ణా　　గోదావరి　　యమున

4. నాగార్జున సాగర్ ను ఏ సంవత్సరంలో శంకుస్థాపన చేశారు?

   1988　　1966　　1955

5. నాగార్జున సాగర్ నుండి 14 కి. మీ. లాంచీలో ప్రయాణం చేస్తే ......వస్తుంది ?

   నాగార్జున అభయారణ్యం　　నాగార్జున కొండ　　నాగార్జున కాలువ

6. ఇక్ష్వాక రాజులు నాగార్జున కొండ ప్రాంతాన్ని ......పేరుతో పరిపాలించారు?

   కృష్ణాపురి　　జయపురి　　విజయపురి

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.

**Designed By MAHESH MACHARLA.SGT.MPPS KOTHAPET O/C.JAGTIAL.**